



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

సోమవారం| 14 జూలై 2025

పేజీలు 8


వృత్తులు,వృత్తి నైపుణ్యాలను కాపాడుకున్నట్లే

## మన భాషను కాపాడుకోవాలి

- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్
- తీర్మాణాలతో ముగిసిన తెలుగు భాషా పరిరక్షణ రాష్ట్ర సదస్సు



పుస్తకావిష్కరణ చేస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ,తదితరులు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మన వృత్తులు, వృత్తి నైపుణ్యాలను కాపాడుకున్నట్లు మన తెలుగు భాషను కాపాడుకోవాలని వక్తలు అన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలుగు భాష పరిరక్షణ రాష్ట్ర సదస్సు రెండోరోజు ఆదివారం చాలా ఆలోచన, ఆత్మకమైన, శాస్త్రీయమైన, సుప్రమానికమైనటువంటి తీర్మాణాలతో ముగిసింది. ఈ సదస్సుకు అధ్యక్షులుగా పురాత చంద్రశేఖర్ కల్పన వ్యవహరించారు. సంచాలకులుగా పత్తి ఓబులయ్య, ఉపాధ్యక్షులుగా విజయ, కె శర్మ, కార్యదర్శిగా డాక్టర్ పార్వతీదేవి దండబోయిన వ్యవహరించారు. 26జిల్లాల నుంచి దాదాపు 16మంది 20 మంది దాకా ప్రతినధులు, భాషా సేవకులు, సాహిత్యకారులు వచ్చారు. వారందరు చాలా అమూల్యమైనటువంటి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరు చెప్పినటువంటి విషయం మాతృభాషలోనే బోధన జరిగితే విద్యార్థి లేదా మిగతా 2లో

- ఒక్క గేటు ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల
- 883.30 అడుగులకు చేరిన నీటిమట్టం
- ఇన్ ఫ్లో 73,586 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 95,677 క్యూసెక్కులు
- వరద తగ్గడంతో ఒక్కగేటును కూడా మూసివేసే అవకాశం

## శ్రీశైలం డ్యాంకు తగ్గిన వరద ప్రవాహం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి వరదనీటి ప్రవాహం మరింతగా తగ్గింది.కేవలం ఒక గేటు ద్వారా 27,295 క్యూసెక్కులు,రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 68,382 క్యూసెక్కులు మొత్తంగా 95,677 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్కు విడుదల చేస్తున్నారు.శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు.కాగా ఆదివారం సాయంత్రం 6 సమయానికి డ్యామ్ నీటిమట్టం 883.30 అడుగులుగా నీటి నిల్వ సామర్థ్యం 206.0996 టీఎంసీలుగా నమోదైంది.ఇదే సమయానికి జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 73, 586 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైల జలాశయానికి చేరింది. జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా గడచిన 24 గంటల వ్యవధిలో మిగతా 2లో



శ్రీశైలం డ్యామ్ ఒక్క గేటు ద్వారా విడుదల అవుతున్న నీటి దృశ్యం

## తిరుమల కొండ పై స్మశానాన్ని వెంటనే తొలగించాలి

- విహెచ్‌పి జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్



మాట్లాడుతున్న విహెచ్‌పి జాతీయ అధికార ప్రతినిధి శశిధర్

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** తిరుమల కొండపై స్మశానాన్ని వెంటనే తొలగించాలని విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్ అన్నారు. ఆదివారం నగరంలోని విహెచ్‌పి కార్యాలయంలో జరిగిన విహెచ్‌పి దక్షిణాంధ్ర రాష్ట్ర ప్రచార-ప్రసార విభాగం( మీడియా కన్వీనర్)ల సమావేశానికి ముఖ్యఅతిథిగా రావినూతల శశిధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రావినూతల శశిధర్ మాట్లాడుతూ మిగతా 2లో

మల్లన్న ఉచిత స్పర్శ దర్శనం

## నిలుపుదల

- భక్తుల రద్దీ కారణంగా వారం రోజులపాటు ఉచిత దర్శనానికి బ్రేక్




శ్రీశైలం ఆలయ దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల జలాశయం పూర్తిస్థాయిలో నిండిన కారణంగాను, శ్రీశైలం ఆనకట్ట గేట్లు తెరచినందువలన గత రెండురోజులుగా భక్తులరద్దీ అధికంగా ఉంటోంది. ఈ రద్దీ ఈ వారమంతా కూడా కొనసాగే అవకాశం ఉంది.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచు కుని ఈ వారంలో అనగా మంగళవారం నుంచి శుక్రవారం వరకు కల్పించబడే ఉచిత స్పర్శదర్శనం నిలుపుదల చేస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల15నుండి 18 వరకు మధ్యాహ్నవేళలో కల్పించే ఉచిత స్పర్శదర్శనానికి అవకాశం ఉండదన్నారు.సర్వదర్శనం క్యూలైన్లలోని భక్తులందరికీ కూడా శ్రీస్వామివార్ల అలంకార దర్శనం మాత్రమే కల్పించడం జరుగుతుందన్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని,భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ వారంలో ఉచిత స్పర్శదర్శనం నిలుపుదల చేసామన్నారు. మిగతా 2లో

కోసిగి కొండ పై

## పురాతన సమాధులు

- బృహత్తు శిలాయుగం నాటి సమాధులుగా గుర్తింపు
- 1000-1600బిసిఇ కాలం నాటివని అంచనా
- సాంకేతిక సహాయకులు మహేంద్రనాయుడు



సమాధులను గుర్తిస్తున్న పురావస్తు అధికారులు

2లో

మంచినీటి సమస్య

## తీర్చేవారెవ్వరు..?

- విరుపాపురం ట్యాంక్ నుండి అందని నీరు..
- అడుగంటిపోయిన బోర్లు

2లో



నీటి కోసం తోపుడు బండ్లతో ప్రజల ఇబ్బందులు

# శ్రీశైలం డ్యాంకు తగ్గిన వరద ప్రవాహం

(మొదటి పేజీ తరువాయి)

కుడిగట్టు జల విద్యుత్ కేంద్రానికి 32,153 క్యూసెక్కులు,ఎడమగట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రానికి 35, 670 క్యూసెక్కులు,మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,600 క్యూసెక్కులు,పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ కు 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.నీటి ఆవిరి రూపంలో 232 క్యూసెక్కుల నీరు ఆవిరైంది.ఆంధ్ర పరిధిలోని జల విద్యుత్ కేంద్రంలో 17.414 మిలియన్ యూనిట్లు, తెలంగాణ పరిధిలోని జల విద్యుత్ కేంద్రంలో 17.721 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.వరద ప్రవాహం తగ్గటంతో తెరిచి ఉంచిన ఒక్క గేట్టును కూడా మూసివేసే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# మల్లన్న ఉచిత స్పర్శ దర్శనం నిలుపుదల

(మొదటి పేజీ తరువాయి)



భక్తులు ఈ మార్పును గమనించవలసినదిగా ఆయన కోరారు.

**ట్రాఫిక్ సమస్యతో భక్తులకు తప్పని ఇక్కట్లు :** శ్రీశైలం ఘాట్రోడ్లో భక్తులకు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు తప్పలేదు. శని, ఆదివారాల్లో తెలంగాణ ప్రాంతాల నుంచి శ్రీశైలానికి అధిక సంఖ్యలో భక్తులు వాహనాల్లో తరలి వస్తున్నారు.మల్లన్న దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో ఒకేసారిగా వందల సంఖ్యలో వాహనాల రాకపోకలతో ఘాట్ రోడ్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది.ఆదివారం కూడా శ్రీశైలం డ్యాం నుంచి దోమలపెంట చెక్పోస్ట్ వరకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పలేదు.

# తిరుమల కొండపై స్మశానాన్ని వెంటనే తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది రాయచోటిలో మార్చి 4న శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన అల్లర్లు, అంతకుముందు అయ్యప్ప స్వామి శోభాయాత్రపై రాళ్లు రువ్వి అల్లర్లు రేపిన విషయం అలాగే అదే రాయచోటి జూలై 1న అబూబకర్ సిద్దికి, మహమ్మద్ అలీ అనే ఇద్దరు ఉగ్రవాదులు ఉన్నట్లు అరెస్టు సంచలనం సృష్టించిందన్నారు. అలాగే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం, ప్రపంచంలోనే మహాక్షేత్రం కలియుగ వైకుంఠంగా పిలిచే తిరుమలలో స్మశానం ఉన్నదన్న విషయం కలకలం రేపుతోందని ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిటిడి చైర్మన్లు హిందూ సమాజానికి నిజానిజాలు తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే దేవాలయాలకు చెందిన లక్షలాది ఎకరాల భూములు అన్యాక్రాంతమయ్యాయని మరీ ముఖ్యంగా కర్నూలు జిల్లాలో చాలా భూములు అన్యాక్రాంతమయ్యాయని అన్నారు. ఈ విషయమై దేవాదాయ శాఖ మంత్రి, దేవాదాయ శాఖ కమీషనర్లు వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో విహెచ్పి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేయడానికి కూడా వెనకాడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి దక్షిణాంధ్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య, కార్యదర్శి పత్రి కోటేశ్వరరావు, మీడియా కన్వీనర్ మాళిగి భాను ప్రకాష్, జిల్లా అధ్యక్షులు బిస మద్దిలేటి పాల్గొన్నారు.

# మండలంలో యూరియా పంపిణీ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్మండలంలోని యూరియాను మండల వ్యవసాయధికారి జి .మల్లేష్ కుమార్ పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఏఓ మాట్లాడుతూ రైతు సోదరులు యూరియా గురించి ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని,మండలంలో దాదాపుగా రైతు సేవా కేంద్రాలలో మరియు ఎరువు దుకాణదారుల రిటైలర్ వద్ద కూడా 238 టన్నుల(5192 బస్తాల)యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ అధికారి తెలియజేశారు. కొత్తకోట23, బురాన్ దొడ్డి10,పోలకల్ 25, కొండాపురం12, ముడుమాల 85,సి.బెళగల్ 37,బ్రాహ్మణ దొడ్డి10 గుండ్రేవుల 8,యనగండ్ల12, కంబదహాలు16 టన్నులు యూరియా ఉంది.అదేవిధంగా రైతులకు డీలర్లు ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా అమ్మినట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా రైతులు కూడా ఎక్కువ సంఖ్యలో ఇంట్లో యూరియా బస్తాలను నిల్వ ఉంచు కోరాదని అవసర నిమిత్తం మాత్రమే యూరియాను వాడాలని తెలియజేశారు. అధిక మొత్తంలో వాడకుండా భూసార పరీక్షల ప్రమాణాల ప్రకారం యూరియా ఎరువులను వాడాల్సిందిగా వ్యవసాయ అధికారి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారితోపాటు వ్యవసాయ సిబ్బంది ఎంపీఈఓ వెంకటేశ్వర్లు రైతు సోదరులు డీలర్లు పాల్గొన్నారు.



కొడాపురంలో యూరియా ను పంపిణీ చేసిన ఏఓ మల్లేష్ కుమార్

# పిజిఆర్ఎస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-మండల తహశీల్దార్ వి. వెంకటలక్ష్మి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండల ప్రజలు పిజిఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ వి. వెంకటలక్ష్మి సూచించారు.మండలంలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయాలు తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం యందు మండల అధికారులు ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలనుండి దరఖాస్తులను స్వీకరించి పరిష్కారం చూపెడరు. కావున ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ వి. వెంకటలక్ష్మి సూచించారు.

# వృత్తులు, వృత్తి నైపుణ్యాలను కాపాడుకున్నట్లే మన భాషను కాపాడుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పిల్లవాడు సంపూర్ణమైనటువంటి విజ్ఞాన అభివృద్ధిని వికాసాన్ని పొందగలరని భావించారు. వారే జాతికి ఆవిష్కర్తలుగా, శాస్త్రవేత్తలుగా, చక్కటి దేశభక్తులుగా విలువలతో ఎదుగుతారని, జాతికి ఒక సంపదగా ఉపయోగపడతారన్నారు. సదస్సు దీనికి తగిన ట్లుగా 1నుండి 5వ తరగతి వరకు ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో తెలుగులోనే బోధన జరగాలన్న ప్రథమ సూచన తర్వాత టెన్త్ క్లాస్ వరకు తెలుగు కచ్చితంగా రెండు పీరియడ్లు బోధించబడాలని ఆ తర్వాత ఇంటర్లో తప్పనిసరిగా తెలుగు ప్రధాన అంశంగా ఉండాలన్నారు. డిగ్రీ, పిజీ వరకు అలాగే వృత్తి సాంకేతిక విద్యల్లో కూడా తెలుగు ఒక అంశంగా బోధించబడాలన్నది వారి ఆలోచన అలాగే ప్రభుత్వం తీసుకునే



మాట్లాడుతున్న మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

అనేక ఉత్తర ప్రత్యుత్తరాలు కానీ వినతిపత్రాలు కానీ వారు జారీ చేసేటువంటి ఆదేశాలు కానీ అన్ని తెలుగులోనే ఉండాలని, ప్రజలకు చేరువైన భాషలో పాలకులు, ప్రభుత్వాలు వ్యవహరిస్తే చాలా ప్రయోజనకరమనే విషయాన్ని తీర్మానంగా తీసుకున్నారు.పొరుగు రాష్ట్రాలు తమిళ, కర్ణాటక వాళ్లు ఎలాగైతే తమ భాషను రక్షించుకుంటున్నారో మనం కూడా ఆ దిశలో మన ఆస్తి అయిన తెలుగు భాషను ఉద్ధరించుకోవాలని తీర్మానాలు చేశారు. దీనికోసం రాష్ట్ర మంతా ఉద్యమాలు, సమావేశాలు జరగాలన్నారు. ఈ సదస్సుకు గౌరవ అధ్యక్షులుగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరయ్యారు. వారు మాతృభాషను ఉద్ధరించుకుని కాపాడుకునే దిశలో ప్రతిఒక్కరు జాగ్రత్తగా వ్యవహరించాలని సభలో కోరారు. సదస్సులో తూమాటి సంజీవరావు పుస్తకావిష్కరణ విశిష్ట తెలుగు దిగ్దర్శనం అనేటువంటిది విష్కరణ జరిగింది. అలాగే నంది వెలుగు ముక్తేశ్వరరావు పాలనా భాషాగా, బోధనా భాషగా తెలుగు యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో శ్యామసుందర శాస్త్రి, ఎం లక్ష్మయ్య, గుబ్బ బాలస్వామి, హైమావతి, సునీత, నీలిమ, సుబ్బలక్ష్మి, నంద్యాల నుండి అన్నం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోసిగి కొండపై పురాతన సమాధులు

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగి తిమ్మప్పకొండపై పురాతన కాలంనాటి సమాధులను గుర్తించడం జరిగింది. ఆదివారం పురావస్తు ప్రదర్శనశాఖకు చెందిన సాంకేతిక సహాయకులు మహేంద్రనాయుడు ఔనిక చరిత్ర పరిశోధకుడు ఆవుల రాఘవేంద్ర, కానిస్టేబుల్ నాగన్న, ఉపాధ్యాయుడు రాముడుతోపాటు తెలుగుదేశం నాయకులు ఈరన్న కలిసి కోసిగి కొండపై ఉన్న సప్పట్ల గుండ ప్రదేశంలో సమాధులను పరిశీలించడం జరిగింది. సాంకేతిక సహాయకులు మహేంద్రనాయుడు మాట్లాడుతూ అనంతపురం రీజియన్ సహాయ సంచాలకులు సామినాయక్గారి ఆదేశాల మేరకు కోసిగి తిమ్మప్పకొండను పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో బృహత్ శిలాయుగంనాటి సమాధులుగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. అలాగే ఒక కిలోమీటర్ రేడియస్ పరిధిలో డాల్మెన్ సిస్ట్ బేరియల్స్ గుర్తించి 1000–1600బిసిఇ కాలం నాటివిగా నిర్ధారించడం జరిగిందన్నారు. ఈ పురాతన సమాధులు అత్యంత ప్రాధాన్యత కలిగిన వని చారిత్రక అవగాహనలేక కొన్నింటిని ధ్వంసం చేశారని ఆయన



సమాధి ఆనవాళ్ళదగ్గర పురావస్తు అధికారులు పోలీసులు

తెలిపారు. మిగిలిన ఆనవాళ్ళను భద్రంగా ఉంచుకోవాలని వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నివేదికను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వారి ఆదేశాల అనంతరం మళ్ళీ కొండపై పరిశీలనలు చేపడతామని వారు తెలిపారు. ఎవరైనా ఆనవాళ్ళను ధ్వంసం చేయవద్దని కోరడం జరిగింది.

# మంచినీటి సమస్య తీర్చేవారెవ్వరు..?



మోటార్ పని చేయడంలేదంటున్న ప్రజలు

**హొళగుంద,మేజర్న్యూస్:** హొళగుంద మండలం నెరణికి గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఏర్పడిందని..నీటి సమస్యను తీర్చే నాథుడు ఎవ్వరని ఆగ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హాలహర్వి మండలం విరుపాపురం గ్రామం వద్ద ఉన్న స్టోరేజ్ ట్యాంక్ నుండి నెరణికి గ్రామానికి సక్రమంగా రావడంలేదని చెప్పారు. ఎందుకంటే విరుపాపురంకు నెరణికి గ్రామానికి చాలా దూరం కావడంతో నీరు సరఫరా చేసినా లీకేజీ కారణంగా మార్గ మధ్యలోనే నీరు ఆవిరి అయిపోతాయని ప్రజలు చెప్పారు.గ్రామ పంచాయితీ అధికారులు బోర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తుంటే బోర్లు కూడా అడగండిపోవడంతో నీరు అంతంతా మాత్రాన వస్తున్నాయన్నారు. మోటర్ కాలిపోవడం..చిన్నపాటి సమస్యలు రావడంతో సమస్య జఠిలమయిందన్నారు.నీటి కోసం గ్రామంలో ఉన్న ట్యాంక్ వద్దకు తోపుడు బండ్లతో బిందెలను పెట్టుకుని వచ్చి చాలా ఇబ్బందులు ఎదుర్కొని నీటిని తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు.సమస్యను అధికార పార్టీ పాలకులకుల దృష్టికి తీసుకెళ్లినా ఆధికారులకు చెప్పినా ఫలితంలేదన్నారు.వర్షా కాలంలో కూడా నీటి ఎద్దడి తప్పడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.ఈ విషయం గురించి ఆర్డబ్ల్యూస్ జేఈ రాంనీలాను వివరణ కోరగా గ్రామంలో కొత్త బోర్లను వేయించి నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

# తుంగభద్రనదీలో గల్లంతైన యువకుల శవాలు లభ్యం

**– రీస్క్ టీం, సర్పంచ్, పోలీసుల గాలింపు చర్యలు**

**– మిన్నంటిన కుటుంబ సభ్యుల రోధనలు**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంశ్రీరాఘవేంద్ర స్వామి దర్శించుకున్నందుకు వచ్చిన ముగ్గురు యువకులు గల్లంతైన శవాలు ఆదివారం లభ్యమయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. తుంగభద్రనదిలో పుణ్యస్నానం ఆచరించేందుకు వెళ్లిన కర్ణాటక రాష్ట్రం హసన్ జిల్లా జవాగల్లు గ్రామానికి చెందిన ప్రమోద్, అజిత్, సచిన్ శనివారం గల్లంతైన సంఘటన చోటు చేసుకొంది. ఆదివారం డిఎస్పీ ఉపేంద్రబాబు, ఎస్డిఆర్ఎఫ్ సిఐ మహేష్ నాయక్, తహశీల్దార్ రమాదేవి, మంత్రాలయం సర్పంచ్ భీమయ్య నేతృత్వంలో రీస్క్ టీమ్ సభ్యులు ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న మృతి చెందిన యువకుల కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు.

**మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగింత – సర్పంచును అధికారుల అభినందన :** మంత్రాలయం తుంగభద్ర నదిలో స్నానాలు ఆచరించేందుకు వెళ్లి గల్లంతైన ప్రమోద్, సచిన్ మృతదేహాలను వెలికి తీసి ఉదయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య రీస్క్ టీమ్ సభ్యులుగాలింపు చర్యలుచేపట్టగా, ఎక్కడ గల్లంతయ్యారో అక్కడే వారి మృతదేహాలను వెలికి తీశారు. మృతదేహాలు వెలికి తీయడంలో కీలక పాత్ర పోషించిన సర్పంచ్ భీమయ్యను మత్స్యకారులను, పలువురు అధికారులను అభినందించారు.



మృత దేహాల వద్ద రోధిస్తున్న కుటుంబ సభ్యులు

# స్థానిక సుపరిపాలన దిశగా ఎన్నికల రంగంలోకి - దేశాయి యూత్

★సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానాల్లో పోటీకి సంసిద్ధం
★అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ముందడుగు
★దేశాయి నెట్‌వర్క్ అధినేత .. గురురాజదేశాయి



స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అంటున్న గురురాజదేశాయి సైన్యం

**నందవరం,మేజర్‌న్యూస్:** నందవరం మండలంలోని అన్ని గ్రామాల్లో సుపరిపాలన అందించాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం.. కావున అవినీతిరహిత పాలనకోసం ఆయా గ్రామాల్లో ప్రజల సహకారం అవసరం ఉంటుందని నందవరం దేశాయి యూత్ గౌరవ అధ్యక్షులు గురురాజదేశాయి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో యూత్ సభ్యులుఓ తీర్మాణం చేసింది. ఇందులో బాగంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇరు రాజకీయ పార్టీలకు ప్రభావం చూపేవిదంగా ఇకపై అడుగులు ఉంటాయన్నారు. గ్రామీణ పాలనలో దేశాయి యూత్ తరుపున గ్రామగ్రామాన అభ్యర్థులను ముందున్న స్థానిక సంస్థల అన్ని రకాల ఎన్నికలకు బరిలో నిలువడం తధ్యం అన్నారు. ఇలాంటి నూతన అధ్యాయనానికి నాంది పలికినందుకు రాజకీయ విశ్లేషకులు కూడా ఇలాంటి విషయాల్లో యువత కూడా ముందుండి అవినీతి రహిత సమాజం నీరుపణకు నాంది పలకాలనే ఆకాంక్షను కొన్ని సందర్భాల్లో తమ ముందు విశ్లేసించడం జరిగిందన్నారు.ఆ దోరణిలో పెద్దల ఆకాంక్షకు తొలి అడుగు వెయ్యడం జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా అధివకార టిడిపి నుండి తన సభ్యత్వానికి రాజీనామాను ఇటీవలనే గురురాజదేశాయి ప్రకటిండం పాఠకులకు విధితమే..ప్రస్తుత రాజకీయాల్లో అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల సమయంలో కూటమి అభ్యర్థి గెలుపుకు కృషి చేసిన వారిని విస్మరించి ఎన్నికల ముందు వచ్చిన వారికి పదువుల జాతర అందించారని ముందు కూసిన కోయిల పార్టీ వీడుతుంది అనుకుంటే అది జరగలేదు కానీ ఆ కుటుంబ సభ్యుల్లో ఇంకో నాయకుడిలా నెపం పెట్టకుండా తనకు ఎక్కడ ఏలాంటి అవమానాలు ఎదురయ్యాయో తెలియదుకానీ గురురాజదేశాయి టిడిపిని వీడాల్సి వచ్చింది.. అవినీతికి తావులేని రాజకీయాల కోసం కంకణం కట్టుకుని ఇకపై ముందుకు సాగుతానంటున్నారు గురురాజ దేశాయి.. అయన అడుగు జాడల్లో టిడిపికి నందవరం మాజీ సర్పంచ్ రామన్నగౌడు తో పాటు 250 మంది గురురాజదేశాయితో పాటు రాజీనామాలు చేశారు. ఇలా అన్యాయం ఎదురించడానికి ఎవరైతే ముందుకు వస్తారో వారితో దేశాయి యూత్ అండదండలు వహిస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ ఓటు బ్యాంకును దెబ్బతీస్తూనే తమ అభ్యర్థుల గెలుపు కోసం ప్రయత్నాలను చేపడతాం అన్నారు.

# పుల్లగుమ్మి రైతులకు అండగా నిలుస్తాం..

**ఏపిరైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ**



పంట పొలాలను పరిశీలిస్తున్న ఏపి రైతు సంఘం నాయకులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** పుల్లగుమ్మి రైతులకు ఏపి రైతు సంఘం అండగా నిలుస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి ఏ.కృష్ణలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లగుమ్మిలో ఉండే రైతులందరూ సన్న, చిన్నకారు రైతులనీ, అత్యంత పేద రైతులని, వారి తాతల కాలం నుండి ప్రభుత్వ భూమిని చదును చేసి ఎంతో కష్టపడి నేడు అన్ని పొలాల్లో బోరు, బావుల ద్వారా సర్కారు ఏరియాను తలపించే విధంగా పంటలను పండిస్తున్నారన్నారు. అలాంటిది గ్రామానికి చెందిన మద్ది పెద్దరాముడు అనే రైతుకు ఉన్న ఒకటిన్నర పొలంలో మదనపల్లిలో పండించే టమోటా రకం పంటను పండిస్తున్నాడన్నారు. ఒక్క రైతే కాదు భూమి భాదిత రైతులు సుమారు 150 మంది పచ్చిమిర్చి, ఉల్లి, టమోటా, మామిడి, మొక్కజొన్న, సద్ద, కంది పంటలతో వివిధ రకాల పంటలను సాగు చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. ఇలాంటి భూములలో సీతారామయ్య మైన్ ఓనర్ వచ్చి రైతుల గుండెలు ఆగిపోయేలా ఐరన్‌ఓర్ మైనింగ్‌ను నిర్వహించడం దారుణమన్నారు. కావున మైనింగ్ పనులను నిలిపివేసి, రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో రైతులను సంఘటితం చేసి ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు జనార్ధన్, శంకర్, శ్రీనివాసులు, లక్ష్మన్న, రంగస్వామి, శివన్న, పూరిసేటి శివన్న, మెంతు లక్ష్మన్న, తలారి బాలు, రమేష్, ఈశ్వర్‌రెడ్డి, మర్కాపురం సుబ్బారెడ్డి, తలారి నాగరాజులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి కోట్ల దంపతులకు విశేష స్పందన

**బోయిన్‌చెరువుపల్లె టిడిపి నాయకులు కాంతారావు**



టిడిపి నాయకులు కాంతారావు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా, గడిచిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ దంపతులకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని బోయిన్‌చెరువుపల్లె గ్రామ టిడిపి నాయకులు కాంతారావు అన్నారు. ఆదివారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి హామీలలో భాగంగా తల్లికివందనం పథకం అమలు చేయడం ద్వారా అనేక మంది తల్లుల ముఖాలలో ఆనందం వెల్లువిరిసిందన్నారు. అదేవిధంగా రైతులకు అండగా నిలిచే అన్నదాత సుఖీభవ, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం పథకాలను సైతం ఆగస్టులో ప్రవేశపెట్టడం ఖాయమని ఇందుకు ప్రజలలో నూతన ఉత్సాహాన్ని నింపడం జరుగు తుందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా రాష్ట్రప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం తధ్యమన్నారు.

# జూటూరులో కార్డెన్ అండ్ సెర్చ్

**9 మోటర్ సైకిళ్లు, 31 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం**

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని జూటూరు గ్రామంలో ఆదివారం జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు డిఎస్పి రామాంజనేయ ఆధ్వర్యంలో ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్‌రెడ్డి, ఎస్సై సురేష్ బాబు లు గ్రామంలో కార్డెన్ అండ్ సర్చ్ చేపట్టారు గ్రామంలోని రౌడీషీటర్లు అనుమానిత ప్రాంతాలుఅనుమానాస్పద వ్యక్తుల నివాసాలలో సోదాలు నిర్వహించారు.అనంతరం సీఐ సురేష్ కుమార్ రెడ్డి ఎస్ఐ సురేష్ బాబు లు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా గార్డెన్ అండ్ సెర్చ్‌తెల్లవారుజామునే గ్రామంలోనిఅనుమానిత వ్యక్తుల నివాసాలు సోదా చేసి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 9 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో అక్రమ మద్యం 31 బాటిళ్లు పట్టుకున్నట్లుతెలియజేశారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామంలో అనుమానించదగ్గ వ్యక్తులు కనపడినప్పుడు పోలీసులకు సమాచారం ఇయ్యాలని గొడవలకు అల్లర్లకు పాల్పడి బంగారు లాంటి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది అల్లా బకాష్,ఏసయ్య, షేక్షావలి, శివప్రసాద్, పాల్గొన్నారు.



# వలసల రామకృష్ణను పరామర్శించిన కోట్ల సుజాతమ్మ

**డోన్, మేజర్‌న్యూస్:**



వలసల రామకృష్ణను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలసల రామకృష్ణ ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్న సమచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆదివారం వలసల రామకృష్ణ స్వగృహానికి చేరుకొని పరామర్శించారు.

# వైకాపా బీసీ మహిళా నాయకురాలు పై దాడి హేయమైన చర్య



మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** కృష్ణా జిల్లా జడ్పి చైర్‌పర్సన్, వైయస్ఆర్‌సిపి బీసి మహిళా నాయకురాలు ఉప్పాల హారికపై టిడిపి నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. ఆదివారం ఆమె మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటవీకపాలన కొనసాగుతుందని చెప్పడానికి నిదర్శనం మహిళా జడ్పిచైర్‌పర్సన్‌పై టిడిపి నాయకలు దాడి చేయడం ఒక నిదర్శనమన్నారు. టిడిపి, జనసేన నాయకులు కర్రలు, రాళ్ళతో కారుపై పోలీసుల సమక్షంలోనే దాడిచేసి, కారు అద్దాలు పగలగొట్టారని, తన దారిలో తాను వెళ్తుంటే బీసి మహిళ అని చూడకుండా నోటితో చెప్పలేని విధంగా అసభ్యపదజాలంతో దూషించడం సిగ్గుచేటన్నారు. టిడిపి పార్టీ బీసిలది అని చెప్పుకునే చంద్రబాబునాయుడు ఒక జిల్లా ప్రథమ పౌరురాలు అయిన బీసి మహిళపై దాడి చేయడం కనబడలేదా, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా ప్రజలను పక్కదారిపట్టించడం ఇలాంటి రాజకీయం చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో వైయస్ఆర్‌సిపి నాయకులు, మహిళలపై రోజురోజుకు దాడులు ఎక్కువైయ్యాయని విమర్శించారు.

# రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలి

**:- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రౌడీసీటర్లు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండ సత్ప్రవర్తనతో జీవించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లు, నేర చరిత్ర గలవారికి చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్లు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు.

# టీడీపీతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు సాధ్యం



ఇంటింటా తిరగి ప్రభుత్వ పాలన గురించి చెబుతున్న నాయకులు

**హొళగుంద,మేజర్‌న్యూస్:** టీడీపీతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం సాధ్యమని ఆ పారీ మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఆదాం,సిబిఎన్ ఆర్మీ ముల్లా మోయిన్,40వ బూత్ ఇన్‌చార్జీ షాలి ఆమాన్,జాకీర్ షాలి మహబాషా అన్నారు.సుపరిపాలను తోలి అడుగు కార్యక్రమంపై గ్రామంలోని ఆదివారం ఇంటింటా తిరిగి ప్రభుత్వ పాలను గురించి వివరించారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాటను నిలబెట్టుకున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అల్తాఫ్,సుభాన్,కార్యకర్తలున పాల్గొన్నారు.

# క్రిష్ణగిరి మోడల్ స్కూల్‌కు వెళ్ళుటకు బస్సు సౌకర్యం కల్పించండి

**విద్యార్థుల తల్లిదండ్రుల వినతి**



టిడిపి నాయకులకు వినతిపత్రం ఇస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** వెల్దుర్తి పట్టణం నుండి క్రిష్ణగిరి మోడల్ స్కూల్‌కి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు ఆదివారం టిడిపి నాయకులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ వెల్దుర్తి పట్టణం నుండి ప్రతిరోజు ఆటోల ద్వారా పాఠశాలకు వెళ్తున్నామనీ విద్యార్థినీలు తెలిపారు. వెల్దుర్తి నుండి 100 మందికి పైగా విద్యార్థినీ, విద్యార్థులు ఆటోల ద్వారా క్రిష్ణగిరి మోడల్ స్కూల్‌కు తీవ్ర ఇబ్బందులతో రోజు పాఠశాలకు వెళ్ళి వస్తున్నారని తల్లిదండ్రులు వాపోయారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గత రెండు సంవత్సరాల నుండి బస్సు లేక ఆటోల ద్వారానే వెళ్తున్నామన్నారు. కనుక నియోజకవర్గ ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు, మండల టిడిపి నాయకులు, విద్యార్థినీ, విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వెల్దుర్తి నుండి క్రిష్ణగిరి మోడల్ స్కూల్ వరకు ఏపిఎస్ఆర్‌టిసి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు.

## భగవదీత పారాయణం శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ ః** నగరంలోని సంకల్పాగ్ ప్రాంతంలో గల గీతా ప్రచార ధామంలో ఆదివారం శ్రీమత్ భగవద్గీత పారాయణం శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు వెంకటేశ్వర సంగీత నృత్య కళానిలయం వ్యవస్థాపకులు బి నాగమల్లేశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఉదయం 8.30గంటల నుండి 9.30గంటల వరకు భగవద్గీత పారాయణం మీద శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఎవరైనా పాల్గొనవచ్చని అన్నారు. భగవద్గీత పారాయణం వల్ల పిల్లలలో క్రమశిక్షణ, వినయ విధేయత, గురుభక్తి, దేవుని పట్ల భక్తి భావం, సాటి మనిషి పట్ల ప్రేమ, అభిమానం, సేవా గుణం, ఆరోగ్యం వంటివి ఎన్నో మేలు కరమైన అంశాలు తెలుసుకోగలుగుతారని ఆమె అన్నారు. అలాగే గుర్తింపు పట్ల ఆసక్తి గల వారు ఉంటే ఉచితంగా శాస్త్రీయ నృత్యం పట్ల శిక్షణ ఇస్తామని అన్నారు. ఇప్పటికే చాలామంది విద్యార్థులు తమ దగ్గర నృత్య ప్రదర్శనపై శిక్షణ తీసుకొని ఉన్నారని ఆమె అన్నారు.

## ఘనంగా ఆషాఢమాసం మహిళల పండుగ వేడుకలు

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**



కూరగాయ ఆరం వేసి పూజలు చేసిన దృశ్యం

తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగను ఏవిధంగా జరపుకుంటారో దాన్ని అనుగుణం గా మన రాష్ట్రంలో కూడా ఆషాడమాసంలో భాగంగా మహిళలు పూజా వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నా రు. స్థానికంలో శ్రీ సవదత్తి రేణుకా యల్లమ్మ దేవాలయం ఏరియా మహిళలు హజరై అమ్మ వారికి కూరగాయ ల,ఆకుకూరల ఆరం చేసి దేవికి పూలఆరంతో విశేషంగా ఆలంకరించారు. మహిళలు గోరింటాకును ఒకరినొకరు పూసుకుంటు సందడి చేశారు. అనంతరం ప్రసాదాన్ని భుజించి ఆటపాటలతో మహిళలు చిన్నారులు అలరిం చారు. ఈ కార్యక్రమంలో మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.

## పాములపాడులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలో ఆళ్లగడ్డ హరి సర్వోత్తమరావు ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు ఇంటింటికి తిరిగి కర్రపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్ భాష, సయ్యద్ జలాల్ మద్దిలేటి జూపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు



కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

## సజావుగా గ్రామ సభ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని కదిరిపురం తాండలో ఆదివారం సర్పంచ్ రామ్లీబాయి అధ్యక్షతన నిర్వహించిన సమాజిక తనిఖీ గ్రామ సభ సజావుగా జరిగింది.



2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలోని కదిరిపురం తాండ గ్రామ పంచాయితిలో నిర్వహించిన ఎన్ఆర్ఈజిఎస్ పనులకు సంబంధించి ఎస్ఆర్పి భాస్కర్, డిఆర్పి ఉరుకుందలు నిర్వహించిన సామాజిక తనిఖీకి సంబంధించి బహిరంగ గ్రామ సభలలో వివరాలు వెల్లడించారు. గ్రామంలో ఎన్ఆర్ఆజిఎస్లో సుమారు 166 మందికి జాబ్‌కార్డులు మంజూరు అయ్యాయి. వారిలో అందరికి పనులు కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా30పనులకు సంబంధించి రూ.32,19,132లు వేతనాల, రూ.55,192లు మేటిరియల్ రూపంలో మంజూరైనట్లు తెలిపారు. వారిలో 73 మందికి 100 రోజుల పనులుకల్పించారన్నారు. ఈ పనులకు సంబందించి 426 మస్టర్లు నమోదుయ్యాయన్నారు. కొంతమంది పనులకు రాకుండ కూలీ డబ్బులు తీసుకున్నారని . ఆరోపించారని, అయితే వారు పనులకు వెళ్ళి పనులు చేసినట్లు ఆధారాలు చూపించడం జరిగిందని, గ్రామస్తులు కూడా వారు పనులకు వెళ్ళినట్లు రాత మూలకంగా తెలిపారన్నారు. ఈ గ్రామ సభలో ఏపిఓ నిర్మల, టెక్నికల్ అసిస్టేంట్ బాలానాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్నాయక్. సచివాలయ సిబ్బంది. మేట్లు, జాబ్ కార్డుదారులు, గ్రామములు హాజరయ్యారు.

## 142 మెట్రిక్ టన్నుల యూరియా మంజూరు

**- 30టన్నుల డిఎపి మంజూరు**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :**



పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్న తుంభళం సహకార వ్యవసాయ పరపతి సంఘానికి 142.200మెట్రిక్ టన్నులయూరియా మంజూరైందని సహకార పరపతి సంఘం కార్యదర్శినరసింహమూర్తి శనివారం విలేకరులకు తెలిపారు. అలాగే 142.200మెట్రిక్ టన్నుల్లో101మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా 41టన్నులయూరియా నిల్వ ఉందన్నారు. అదే విధంగా 30టన్నుల డిఎపి మంజూరు కాగా డిఎపి కూడా రైతులకే పంపిణీ చేసినట్లు అయన చెప్పారు. అయితే ప్రభుత్వం ధరలకే యూరియా. డిఎపి ఎరువులను రైతాంగానికి ఇవ్వడం జరుగిందని తెలిపారు.

# బాలికల విద్యకు ప్రభుత్వం ప్రోత్సాహం

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**

**డోన్, మేజర్‌న్యూస్ః** రాష్ట్రంలోని బాలికల విద్య కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి అభ్యున్నతి, విద్యాభివృద్ధి కొరకు మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాతపేట ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ బీసి బాలికల వసతి గృహాన్ని ఆదివారంఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలు సందర్శించారు. అనంతరం విద్యార్థినీల వసతి సౌకర్యాలు,భోజన నిర్వహణ, విద్యార్థినీల హజరు, ఆరోగ్య సంరక్షణ వంటి తదితర అంశాలపై వ్యక్తిగతంగా వారు సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ బీసి బాలికల విద్యకు పూర్తి ప్రోత్సాహం ఇవ్వడం మన ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నామన్నారు. విద్యార్థినీలు సురక్షిత వాతావరణంలో, నాణ్యమైన వసతి, ఆహార సౌకర్యాలతో చదువుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. విద్యా రంగ



ఎమ్మెల్యే కోట్లను సన్మానించిన విద్యార్థినీలు

అభివృద్ధే గ్రామీణ సంక్షేమానికి గట్టి పునాధి అని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే కోట్లను విద్యార్థినీలు పూలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, వసతి గృహం సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం..ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్



**తుగ్గలి ,మేజర్‌న్యూస్:** సూపర్ సిక్స్ పథకాలతో రాష్టం అభివృద్ధి జరుగుతుందని,గ్రామాల అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ అన్నారు. ఆదివారం మండలం పరిధిలోనిఎర్రగుడి"సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్వంసం నుండి వికాసం వైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పయనిస్తుందన్నారు. తల్లికి వందనం పథకం,దీపం పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఏట మూడు గ్యాస్ సిలిండర్లు,పింఛన్లు పెంపు, రాష్ట్ర ప్రజలకు త్వరలోనే ఆర్టీసీ బస్సులో మహిళాకు ఉచిత ప్రయాణం,రైతులకు అన్నదాత సుఖీభవ,నిరుద్యోగ భృతి అందిస్తామని వారు పేర్కొన్నారు. ఏడాదిలోని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలోజడ్పీమాజీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు, బీసీ వెంకటస్వామి, బీసీ చంద్రశేఖర్ యాదవ్, తిమ్మయ్య చౌదరి, మనోహర్ చౌదరి, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్,సర్పంచ్ ఓబులేసు, బాలన్న, మిద్దె వెంకటేష్, మిద్దె రవి వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా పంపిణీ ..పత్తికొండ ఏడిఏ

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** మండలంలోని మల్లెపల్లి, బింగిదొడ్డి, వెల్దుర్తి గ్రామాలలోని అవసరమైన రైతులకు పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం యూరియాను ఆయా గ్రామాలలోని రైతు సేవ కేంద్రాల్లో రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతు సేవ కేంద్రాలలో రైతులకు అందుబాటులో యూరియాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా సాగు విస్తీర్ణానికి కావాల్సిన యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. యూరియా విషయంలో రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, మండలంలో యూరియా కొరత లేదన్నారు. ప్రస్తుతం వెల్దుర్తి, మల్లెపల్లి, బింగిదొడ్డి, లక్ష్మినగరం, గోవర్ధనగిరి, కలుగొట్ల గ్రామాలలో ఒక్కొక్క గ్రామంలో 300 బస్తాలు చొప్పున రైతు సేవా కేంద్రాలలో రైతులకు అందుబాటులో యూరియా ఉందన్నారు. కావున యూనియా అవసరం ఉన్న రైతులు మీ గ్రామాలలోని రైతుసేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బింగిదొడ్డి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, వ్యవసాయ మండల అధికారి ఆర్.అక్బర్‌భాష, రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రీకాంత్, లింగన్న, రైతులు పాల్గొన్నారు.



బస్తాలను పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారులు

# కోసిగయ్య దేవాలయ చైర్మెన్ రేసులో తండ్రీకొడుకులు

**- కోసిగయ్య దేవాలయ కమిటీ ఎన్నికకు ప్రభుత్వం ఆదేశం**

**- త్వరలో ఛైర్మెన్‌లు, కమిటీ సభ్యులు ఎన్నిక**

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో వెలసిన శ్రీ కోసిగయ్య దేవాలయ కమిటీకి చైర్మెన్ రేసులో తండ్రీకొడుకులు రేసులో పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం చైర్మెన్ పదవి ఖాళీగా ఉండడంతో కోసిగయ్య దేవాలయ కమిటీ చైర్మెన్‌లు లేక ఖాళీగా ఉన్నాయి. అయితే ప్రభుత్వం నామిటేట్ పదవులను ఈనెల 15వతేదీలోపు పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేయడంతో కోసిగి గ్రామానికి చెందిన నాడిగినిగేరి తాయన్న, నాగినిగేరి మహేష్ పేర్లు గట్టిగా వినిపిస్తున్నాయి. తండ్రి నాడిగేనిగేరి తాయన్న, ఆదేపదవికి కొడుకు నాడిగేనిగేరి మహేష్ రేసులో ఉన్నట్లు చర్చ జరుగుతుంది. అయితే తండ్రి నాడిగినిగేరి తాయన్న పలు కేసుల్లో ఉండడంతో ఆయనకు ప్రభుత్వం అనుమతించకపోతే తన కొడుకైన మహేష్‌ను చైర్మెన్‌గా ఎన్నుకోవాలని అదిషానం కూడా నిర్వహించినట్లు తెలిసింది. తెలుగుదేశంపార్టీకి తిక్కారెడ్డి ఎమ్మెల్యేగా పోటీచేసినప్పటి నుండి ఇప్పటి తెలుగు దేశంపార్టీ ఇన్‌చార్జి రాఘువేంద్రరెడ్డి వెంట నడుస్తూ పార్టీ దేశాలను పాటించడంతో తెలుగుదేశంపార్టీ ఆయన్ను గుర్తించి ఈ పదవి రావచ్చని చర్చ జరుగుతుంది. అలాగే మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి తమ్ముడు రామకృష్ణరెడ్డితో పాటు కోసిగి నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి ఆశీస్సులు ఉండడంతో ఆ చైర్మెన్ పదవి ఆ కుటుంబానికే దక్కుతుందని జోరుగా ప్రచారం జరుగుతుంది. గతంలో కోసిగి దొరల వంశీకులే వంశపార్యంపరంగా చైర్మెన్‌గా కొనసాగారు. అయితే 2014 నుండి తెలుగుదేశం పార్టీ పరిపాలనలోకి రావడంతో నాడిగినిగేరి అయ్యన్నను చైర్మెన్‌గా ఎన్నుకున్నారు. ఆయన పదవి పూర్తయినా.. వైకాపా పాలనలో చైర్మెన్‌లు ఎన్నుకోకుండా ఖాళీగా ఉంచారు. అయితే తెలుగుదేశంపార్టీ పరిపాలనలోకి రావడంతో నాడుగేని తాయన్న, కొడుకు నాడుగేని మహేష్‌లను చైర్మెన్ పదవికి ప్రతిపాదన పంపించడం జరిగింది. త్వరలో కోసిగి దేవాలయ కమిటీ చైర్మెన్‌లను కమిటీసభ్యులను ఎన్నుకునే అవకాశం ఉంది. దీనితో పాటు తెలుగుదేశంపార్టీని నమ్ముకుని ఉన్నవారికి తగిన గౌరవం దక్కిందని నాయకులు, కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తంచేశారు.



నాడిగినిగేరి తాయన్న



నాడిగినిగేరి మహేష్

# అన్ని వర్గాలను గౌరవించి, అభివృద్ధికి కృషి చేస్తాం

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**

**డోన్, మేజర్‌న్యూస్‌:** ప్రతి వర్గాన్ని సమానంగా గౌరవించి, వారి అభివృద్ధికి తోడ్పాటు అందించడం మా నైతిక భాద్యత అని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక పాతపేటలోని శ్రీరాములు దేవాలయం వద్ద ఆర్యవైశ్య సంఘ సభ్యులతో శనివారం ఎమ్మెల్యే కోట్ల ముఖాముఖి చర్చా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ప్రతి వర్గాన్ని సమానంగా గౌరవించడం, వారి అభివృద్ధికి తోడ్పడడం మా నైతిక బాధ్యత అని, ఆర్యవైశ్యులు ఆర్థికంగా నిలబడేందుకు అవసరమైన అన్ని విధాలుగా సహాయసహకరాలు అందిస్తామన్నారు. అదే విధంగా ఆర్యవైశ్య సామాజిక నాయకులు, వృద్ధులు, యువత పాల్గొని వారు ఎదుర్కుంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి



ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్, చాటకొండ శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఏపీ రెసిడెన్సియల్ బాలికలపాఠశాలను తనిఖీ చేసిన ఎంపీ



పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మండలం బనవాసిలోని ఏపీ రెసిడెన్సియల్ బాలికల స్కూల్ ని ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యా బోధన, భోజన మరియు మౌలిక సదుపాయలు, పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రిన్సిపల్ సామ్రాజ్యంతో సమ్మవేశమైన ఎంపీ పాఠాశాలలోని పలు అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌సామ్రాజ్యం పాఠాశాలలోతాగు నీటి సమస్య ఉందని ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని,7, 9వ తరగతులకు తెలుగు, బయాలజీ సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేరని ఆ సబ్జెక్టులకు టీచర్లను నియమించడంతో పాటు పాఠశాలలో రోడ్లు, వీధి లైట్లను ఏర్పాటు చేయాలని ఎంపీనీ కోరగా, దీని పై స్పందించిన ఆయన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

**– అందరికి అండగా ఉంటాం– టీడీపీ ఇంఛార్జ్**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన వైఎస్సార్సిపికి చెందిన ఉరుకుందు, నరసింహులు, నారాయణ, వీరేష్, నరసన్న, భీమా, హనుమంతు, వెంకటేష్, చిన్న భీమన్నతోపాటు 50 కుటుంబాలు కార్యకర్తలు టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరులు రఘునాథ్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఇంచార్జ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి టీడీపీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటారని భరోసానిచ్రాఉ. టీడీపీలోచేరిన వైసీపీ నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు




పార్టీలోకి ఆహ్వానిస్తున్న టీడీపీ ఇంచార్జ్

తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు రాకేష్ రెడ్డి, నారాయణ, ఆచార్, మహేష్, నరసప్ప కుమార్, నరసన్న, బ్రహ్మయ్య, చిన్న భీమన్న, వెంకటేష్, నవీన్, హనుమంతు, భీమన్న, నరసన్న, హోసన్న, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో అన్నివర్గాల ప్రజల్లో అనందం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** టిడిపి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతుందని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగముని అన్నారు. ఆదివారం మండలంలోని బైరాపురం గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించి కరపత్రాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు పంపిణీ చేశారు. పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆద్వర్యలలో పరిశ్రమలు వరదల రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సూపర్‌సిక్స్ పథకాల అమలుతో అన్ని వర్గాల ప్రజలకు



కరపత్రాలు అందచేస్తున్న తెదేపా నాయకులు

న్యాయం జరుగుతుండటంతో సంతృప్తి వ్యక్తం అవుతుందని అన్నారు.టిడిపి బూత్ ఇంచార్జ్ బొగుల రవికుమార్, జి రవికుమార్, వైరాజు, జి మాణిక్యమ్మ, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉలిందకొండలో సుపరిపాలనకు తొలిఅడుగు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, పాణ్యం నియోజకవర్గ పరిశీలకులు అదెన్న, ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, ఏపి టూరిజం డైరెక్టర్ ముంతాజ్ బేగం, ఉలిందకొండ సొసైటీ చైర్మన్ ఇవి రమణ, గ్రామ నాయకులు సుబ్బరాయుడు, కరీం, మురళి, నారాయణ, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



# త్రాగునీటి కోసం తంటాలు..



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో త్రాగునీటి కోసం జనం తంటాలు పడుతున్నారు. అయినా అధికారులు. ప్రజాప్రతినిధులు తమపై కనీసం కనికరం కూడా చూపడం లేదు. తాగునీటి కోసం ఎన్నాళ్లు ఈ కష్టాలు. మాగ్రామ ప్రజలపై ఎందుకు ఇంత వివక్షత.మా గ్రామానికి పెసలబండా రక్షిత మంచినీటి పథకంకింద చేర్చారు. అయినా వారంలోరంగాపురం. తారాపురం గ్రామాలకుఒక్కటి లేదా రెండు సార్లు మాత్రమే అధికారులు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. దీంతో ఈ రెండు గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. ఏళ్ళు గడుస్తున్న. రంగాపురం తారాపురం గ్రామాలకు తాగునీటి సమస్య ఏర్పడుతుందని అందు వల్ల రెండు గ్రామాలప్రజలు తాగునీటి కోసం వ్యవసాయ బోర్లు పై ఆధారపడుతున్నామని చెప్పుతున్నారు. ఓకొక్క సారి మంచి నీళ్లను బిందె ధర రూ10ల నుండి రూ20లు చెల్లించి కొనుగోలు చేసుకొని తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని. ఇప్పటికైనా గ్రామీణా నీటి సరఫరా విభాగం అధికారులు స్పందించి తమ గ్రామాలకు తాగునీటి సరఫరా చేయాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# త్రాగునీటి సమస్య తీర్చిన మంత్రి బిసి

**త్రాగునీటి సమస్య తెలుసుకొని నీటి ట్యాంకర్లను పంపిన మంత్రి బి.సి**



ఇంటింటికి నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్‌:** బి. తాడిపత్రి గ్రామంలో త్రాగునీటి సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారు నీటి కోసం పొలాల వద్దకు వెళ్లి అక్కడి నుండి నీటిని తెచ్చుకోవాలి ఈ సమస్యను తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు మౌళిక వసతుల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అండదండ లతో త్రాగునీటి ట్యాంకరు మరియు ట్రాక్టర్ ఏర్పాటు చేసి నీరు ఇంటింటికి సరఫరా చేస్తున్నారు.

# కృష్ణగిరి సిపిఐ కార్యదర్శిగా రవిమోహన్ ఏకగ్రీవ ఎన్నిక



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి మండల సిపిఐ కార్యదర్శిగా బోయబొంతిరాళ్ళ గ్రామ సర్పంచ్ జె.రవి మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.పత్తికొండలో జరిగిన 14వ నియోజకవర్గ మహా సభలలో ఆయన ఎన్నికైయ్యారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య,జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,మండల ఇంఛార్జ్ నబీరసూల్ తెలిపారు.మండల సిపిఐ కార్యదర్శిగా జె.రవిమోహన్‌తో పాటు సహాయ కార్యదర్శులుగా ఆర్.బి.చిన్నమాదులు , డి.పరమేశ్వరరెడ్డి, ఇంకా పలువురు కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# నంద్యాల రచయితలకు సత్కారం..

**తెలుగు భాషా సదస్సులో నంద్యాల కవులకు సత్కారం**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** కర్నూలు నగరంలోని టీజీవి కళాక్షేత్రంలో తెలుగు భాషా వికాస ఉద్యమం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి తెలుగు భాషా సదస్సులో నంద్యాల పట్టణానికి చెందిన తెలుగు పండితులు రచయితలు అన్నెం శ్రీనివాస రెడ్డి, డా.నీలం వెంకటేశ్వర్లు,మహమ్మద్ రఫీ సత్కారం అందుకున్నారు. "మాతృభాషగా తెలుగు, అధికార భాషగా తెలుగు" అనేఅంశాలపైసదస్సులో వారు ప్రసంగించారు. తెలుగుభాషలో వివిధ ప్రక్రియలలోఅద్భుతమైన సాహిత్యం వెలువ డిందని, మాతృభాష తెలుగును కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కంకణబద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు సాహితీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.సాహితీవేత్తలు విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి ముక్తేశ్వరరావు, పత్తి ఓబులయ్య, చంద్రశేఖర కల్కూర, జె.యస్.ఆర్.కె శర్మ, శ్రీమతి దండెబోయిన పార్వతీ తదితరులు నంద్యాల రచయితలను ఘనంగా సన్మానించారు. సత్కారం అందుకున్న రచయితలను నంద్యాల సాహితీ సంస్థల నిర్వాహకులు డా. హయగ్రీవాచారి, డా. గెలివి సహదేవుడు, డా. రవీంద్రనాథ్, డా.రమణమూర్తి, శ్రీనివాసమూర్తి తదితరులు అభినందించారు.



సూర్య

సోమవారం 14 జూలై 2025

# DSC (SGT) MODEL PAPER

40. ఎమ్‌హెచ్‌ఆర్‌డి చివరి మంత్రి మరియు మొదటి విద్యామంత్రి ఎవరు?
 1. పియూష్ గోయల్ 2. కపిల్ సిబాల్
 3. రమేష్ పోఖిరియల్ 4. జైరాం రమేష్

41. మూల్యాంకనం అనేది అవిరళ ప్రక్రియ అని తెలిపినది?
 1. మాధ్యమిక విద్యా కమిషన్
 2. ప్రాతిపదికవిద్య
 3. కొఠారి కమిషన్
 4. ఈశ్వరి బాయ్ పటేల్ కమిటి

42. యూనిట్, వార్షిక పరీక్షలకు మాత్రమే పరిమితమై ఉండునది?
 1. మూల్యాంకనం 2. మదింపు
 3. ప్రశ్నావళి 4. మాపనం

43. ఫార్మేటివ్ అసెస్మెంట్ ఎన్ని మార్కులకు నిర్వహించాలి?
 1. 60 2. 100
 3. 80 4. 50

44. గణితంలో విద్యా ప్రమాణాలు సంఖ్య
 1. 10 2. 6 3. 5 4. 4

45. అత్యంత ఎక్కువ విశ్వసనీయత, అత్యల్ప ఆత్మాశ్రయత కలిగిన ప్రశ్నలు
 1. విషయతంత్ర 2. వ్యాసరూప
 3. మౌఖిక 4. సంక్షిప్త సమాధాన

46. ఉమ్మడి సంబంధం, ఉమ్మడి ధర్మం ఆధారంగా రూపొందించబడే ప్రశ్నలు
 1. ప్రశ్నరూపం 2. పురాణ ప్రశ్నలు
 3. సంసర్గ ప్రశ్నలు 4. సాదృశ్య ప్రశ్నలు

47. బ్లూ ప్రింట్ నందు ఉండని పట్టిక
 1. లక్ష్యాల భారత్వ పట్టిక
 2. కఠిన స్థాయి భారత పట్టిక
 3. ప్రశ్నకృతి భారత్వ పట్టిక

48. దీర్ఘచతురస్రం : (........) :: చతురస్రం :
 ఇది ఏ రకానికి చెందిన ప్రశ్న.
 1 సంసర్గం 2. సాదృశ్యరూపం
 3. వర్గీకరణ రూపం 4. మాస్టర్ లిస్ట్ రూపం

49. ఒక వ్యక్తి తనకు తెలిసిన విషయాలను తెలియని వ్యక్తికి తెలియజేయడం
 1. జడ్పిడి 2. స్కీమాట
 3. అనుగుణ్యత 4. బోధన

50. మూల్యాంకనం ప్రధాన ఉద్దేశ్యం కానిది
 1. మార్కులు, ర్యాంకులు
 2. జ్ఞాన నిర్మాణం 3. నిజ జీవిత అన్వయం
 4. సామర్థ్యాల నిర్ధారణ

51. విజ్ఞానము, అవగాహన, వినియోగము, నైపుణ్యాలను పెంపొందించు ప్రశ్నల రకము.
 1. వ్యాస రూప 2. లక్ష్యాత్మక
 3. విషయనిష్ఠ 4. లఘు సమాధానము

52. విజ్ఞాన శాస్త్ర బోధన అభ్యసనకు, మదింపునకు శక్తివంతమైన సాధనం
 1. ప్రోబ్స్ 2. వర్క్ షీట్స్
 3. గ్రాఫిక్స్ 4. రూబ్రిక్స్

53. లక్ష్యాత్మక ప్రశ్నలతో సంబంధం లేనిది
 1. ఒక్కమాటలో పూరించే ప్రశ్నలు
 2. ఎన్నుకునే ప్రశ్నలు
 3. లఘు సమాధాన ప్రశ్నలు
 4. సాదృశ్య ప్రశ్నలు

54. విద్యార్థుల జ్ఞాన అవగాహనలను తొందరగా గుర్తించుటకు ఉపయోగపడే పరీక్షలు
 1. మౌఖిక పరీక్షలు 2. రాత పరీక్షలు
 3. ప్రయోగ పరీక్షలు 4. నియోజనాలు

55. సరి కానిది
 1. రూపాత్మక 2. స్థాన నిర్దేశిత
 3. సంకలన 4. లోపనిర్ధారణ

56. లోపాల నిర్ధారణ పరీక్షలు విద్యార్థుల యొక్క దీనిని తెలుసుకోవటానికి వాడుతారు.
 1. సాధనాస్థాయి 2. మూర్తిమత్వము
 3. సృజనాత్మకత 4. అభ్యసనా సమస్యలు

57. కోర్సు పూర్తయిన తర్వాత చేసే మూల్యాంకనము
 1. లోప నిర్ధారణ 2. రూపన
 3. బాహ్య 4. సంగ్రహణాత్మక

58. క్రింది వాటిలో సాధన నికష
 1. రేటింగ్ స్కేలు 2. ప్రజ్ఞా పరీక్ష
 3. ప్రశ్నావళి 4. చెక్ లిస్ట్

59. నిర్మాణాత్మక మూల్యాంకనమును మొత్తం 100% కేటాయిస్తే ప్రాజెక్టు పనులకు, లఘు పరీక్షకు ఎంత శాతం ఉంటుంది?
 1. 20%, 40% 2. 40%, 20%
 3. 20%, 20% 4. 10%, 20%

60. అభ్యాసకునికి ప్రాధాన్యత ఉండే మదింపు రకము
 1. స్వీయ 2. తోటి పిల్లలతో
 3. జట్టు 4. ప్రైవేట్ కావు

61. ఏ చట్టం ప్రకారం మన రాష్ట్రంలో సిసిఇ బాలల సర్వతోముఖాభివృద్ధి సాధన దిశగా ప్రవేశపెట్టాలని నిర్ణయించారు?
 1. ఆర్‌టిఇ 2009
 2. ఎపిఎస్‌సిఎఫ్ 2011
 3. ఎన్‌సిఎఫ్ 2005
 4. ఎన్‌పిఇ 1986




62. సరైన ప్రవచనాన్ని పేర్కొనుము
 ఎ. మాపనం మూల్యాంకనము ఒకటి కాదు
 బి. కానీ ఒకే ప్రక్రియతో ముడిపడి ఉంటాయి.
 సి. మాపనం పరిమాణాత్మకంగా ఉంటుంది.
 1. ఎ,సి 2. ఎ,బి
 3. ఎ,బి,సి 4. బి,సి

63. ఈ క్రింది వాటిలో మూల్యాంకనము ప్రయోజనం కానిది
 1. విద్యార్థుల లక్ష్య సాధనను తెలుసుకొనుట
 2. బోధనా లక్ష్యాల ఎంపికకు
 3. అభ్యసన కృత్యాల ప్రభావాలను నిర్ధారించు కోవటానికి
 4. విద్యా నాణ్యతను తెలుసుకోలేము.

64. సిసిఇ గ్రేడింగ్‌లో సరి కాని జత
 1. 51-70 : బి ప్లస్ 2. 71-90 : ఎ
 3. 41-60 :బి 4. 91-100 :ఎ ప్లస్

65. మాట్లాడే అలవాట్ల సంక్లిష్ట వ్యవస్థయే భాష అన్నది ఎవరు?
 1. బ్లర్ 2. హాకెట్
 3. సైమన్ పాటర్ 4. రామచంద్ర వర్మ

66. భాషా వేత్తల అభిప్రాయం ప్రకారం ప్రస్తుతం ప్రపంచంలో మాట్లాడే భాషల సంఖ్య
 1. 5000 2. 7000
 3. 2500 4. 200

67. ప్రపంచంలో తొలిగా ఒక భాష ఉండి కాలక్రమంలో అనేక భాషలు అయ్యాయి అని చెప్పే వాదానికి ఏమని పేరు?
 1. బహు మూల భాషవాదం
 2. ఏకభాషాభాగం
 3. ఏకమూల భాషావాదం
 4. బహుభాష వాదం

68. అప్రామాణికమైన 'నూరు' అనే పదానికి ప్రామాణిక రూపం ఏది?
 1. పాతిక 2. వంద
 3. శత 4. ఏదీకాదు

69. ప్రామాణిక భాషగా వ్యవహరించబడిన జిల్లాలు
 1. ఉభయగోదావరి జిల్లాలు 2. గుంటూరు
 3. కృష్ణా 4. పైవన్నీ

70. పత్రిక, రేడియో మరియు ప్రసార మాధ్యమాలలో వాడే భాష
 1. మాండలిక భాష 2. ఆధునిక భాష
 3. ప్రామాణిక భాష 4. గ్రాంధిక భాష

71. లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా గ్రంథకర్త ఎవరు?
 1. గ్రియర్ సన్ 2. బ్లూమ్ ఫీల్డ్
 3. ఛామ్ స్కి 4. క్రిషన్

72. భారతదేశంలోని భాషా కుటుంబాలు ఎన్ని?
 1. 5 2. 6 3. 4 4. 3

73. According to NCF 2005, .............. is a focus area of language education.
 1. Listening 2. Speaking 3. Reading 4. Writing

74. Curriculum anticipates mainly the
 1. Intended activities
 2. Intended test items
 3. Intended learning outcomes
 4. Intended classroom practices.

75. The text book mainly contains the following aspects ..
 1. Vocabulary, activities, Teaching learning material.
 2. Structures, Vocabulary, Themes
 3. Functions, Vocabulary, Teaching Learning Material.
 4. Themes, Activities, Vocabulary.

76. The exercise in the textbook should
 1. Train the students for examinations
 2. Meet the learning needs of the students.
 3. Match the previous question papers.
 4. Meet the teaching ability of the teacher.

77. Which of the following is tripthong.
 1. Peer 2. Layer
 3. Now 4. Pair

78. Howmany phonemes exist in English language?
 1. 16 2. 32
 3. 44 4. 66

79. Evaluation is :
 1. Dimensional Process
 2. Multi-dimensional Process
 3. Multi Process 4. All

80. Any sound with no audible noise prodeced by construction in the vocal tract, is known as :
 1. consonant 2. Plosive
 3. Vowel 4. Uvular

81. ఈ క్రింది వాటిలో సరైనటువంటి వాక్యాలను గుర్తించండి?
 1. పవని నిర్మల ప్రభావతి గారు తూర్పుగోదావరి జిల్లాలో జన్మించారు.
 2. అనాథ ఎదలో ముల్లు, స్త్రీ నాగరికత నవ్వుతోంది మొదలైన ఏడు సుప్రసిద్ధ రచనలు చేసారు.
 3. మాతృభూమి పాఠ్యభాగం కథానిలయం నుండి గ్రహించబడడం జరిగినది.
 4. పవన్ నిర్మల ప్రభావతి గారు పదవ తరగతి వరకు చదివినప్పటికీ కూడా చేయి తిరిగిన రచయిత్రిగా ప్రసిద్ధి చెందారు.
 1. 1 & 2 సరికానివి 2. 3 & 4 సరైనవి
 3. 1 & 3 సరికానివి, 2,4 సరైనవి
 4. 1, 4 మాత్రమే సరైనవి.

82. భారత సాయుధ దళాల మొదటి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా పనిచేసిన సైనిక వీరుడు బిపిన్ రావత్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
 1. ఉత్తరాఖండ్ 2. ఉత్తరప్రదేశ్
 3. మధ్యప్రదేశ్ 4. పంజాబ్

83. సైనికుల యొక్క త్యాగాలను స్మరిస్తూ సైనిక దినోత్సవం ప్రతి సంవత్సరం ఏ తేదీన నిర్వహించడం జరుగుతుంది?
 1. జనవరి 15 2. జనవరి 9
 3. మార్చి 15 4. మే 14

84. అందముల చిందు తీరు తీయములు గల్గి
 ముద్దుగులికేదు నుడికారములను గల్గి
 లలిత జాతీయములు గల్గి యలరుచుండు
 తేట తేనియా యూట మా తెనుగు మాట
 తేట వెన్నెల వెలుగులు తెలుగు నుడులు.... అన్న కవి? ఎవరు?
 1. నాళం కృష్ణారావు
 2. సురవరం ప్రతాప్ రెడ్డి
 3. ఏనుగు లక్ష్మణ కవి
 4. రామకృష్ణ పరమహంస

85. ఈ క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి?
 1. గరికిపాటి మల్లవధాని – 18వ శతాబ్దం
 2. పెరుమాళ్ళ మునెప్ప – 20వ శతాబ్దం
 3. గుండ్లపల్లి నర్సమ్మ – 20వ శతాబ్దం
 4. మారద వెంకయ్య – 17వ శతాబ్దం

86. తెలుగు కవయిత్రులలో నందిపాటి శేషమాంబ గారు ఒకరు. మరి ఈమె ఏ సంవత్సరంలో మరణించారు?
 1. 1940 2. 1945
 3. 1942 4. 1943

87. ఈ క్రింది వాటిలో సరైనటువంటి వాక్యాలను గుర్తించండి.
 1. 1958వ సంవత్సరంలో నా ఉత్తరదేశ యాత్ర పేరుతో యాత్రా రచన చేసినటువంటి వారు బులుసు వెంకట రమణయ్యగారు.
 2. రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం పొందారు.
 3. చిన్నయ్య సూరి బాల వ్యాకరణానికి అనువాదం రాసారు.
 4. గజపతులు నాటి గాథలు, దీప కళికలు ఈయన కథానికలు.
 1. 1 & 2 సరైనవి 2. 2 & 3 సరైనవి
 3. 3 & 4 సరైనవి. 4. 1&4 సరికానివి

88. క్రింది వాక్యాలలో గీత గీసిన పదానికి సరైన నానార్థాలను గుర్తించండి?
 బ్రహ్మనాయుడు సహ పంక్తి భోజనాలు ఏర్పాటు చేసాడు.
 1. దిశ, ఆశ్రయం 2. వరుస, సేన
 3. చిలుక, పలక 4. చూపు, కప్పు

89. తాజ్‌మహల్ సుందరమైనది, విశాలమైనది ఏ రకమైనటువంటి వాక్యం?
 1. సామాన్య 2. సంయుక్త
 3. కర్తరి 4. కర్మణి

90. మణులమూట శతకం ఎవరికి సంబంధించినది?
 1. మాచిరాజు శివరామరాజు
 2. కంచర్ల గోపన్న
 3. గుండ్లపల్లి నర్సమ్మ
 4. కొండూరు వీర రాఘవాచార్యులు

# విద్యార్థులు మంచి ప్రవర్తనతో మెలగాలి

**– ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు**

**ఆదోని, మేజర్ న్యూస్:** విద్యార్థులు మంచిప్రవర్తనతో మెలగాలని ప్రధానోపాధ్యాయులు ప్రతాప్, రత్నం, ఉపాధ్యాయులు మల్లికార్జున, ఎల్లప్ప, ఉమాశంకర్, ఈశ్వరయ్య, ఈరలింగయ్యలు పేర్కొన్నారు. పట్టణంలోని వైఎంకె హైస్కూలులో 1999- 2000బ్యాచ్ 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలు, 25 సంవత్సరాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఎం.బి. రాఘవేంద్ర, నాగవిశ్వేశ్వరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, పిల్లలకు మంచి గుణాత్మక విద్యను నేర్పించాలని ఉద్బోదించారు. సెల్‌ఫోన్, టీవీలకు దూరంగా ఉంచాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చక్కటి ఆహారపు అలవాట్లను పాటించాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు గురువులను సన్మానించి మెమోంటోలను అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు తీపిగుర్తులు, జ్ఞాపకాలను ఒకరినొకరు పరిచయ వేదిక ద్వారా గుర్తుకుతెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు గోపాల్, నాగవిశ్వేశ్వరయ్య, శంబునాథ్, అబ్దుల్, అస్లామ్, ఎం.బి. రాఘవేంద్ర, రోజా ప్రియా, శోభ, యశోధ,వీణ,స్వప్న,లలిత, తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

# హాస్టల్ విద్యార్థులు వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**:– సి బెళగల్ ఎస్సి హాస్టల్ ఆకస్మిక తనిఖీ**
**:– జిల్లా ఎస్సి, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గుడిపల్లె సురేందర్**

**సి.బెలగళ్,కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** హాస్టల్‌లో చదువుకునే విద్యార్థులు వ్యక్తిగత ఆరోగ్య జాగ్రత్తలను పాటించాలని జిల్లా ఎస్సి, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గుడిపల్లె సురేందర్ అన్నారు. ఆదివారం ఆయన సి బెళగల్ మండలంలోని ఎస్సి హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ పరిణామాలు, విద్యార్థులకు అవసరాలు, సౌకర్యాలను పరిశీలించారు. తనిఖీలో ఆయన విద్యా ర్థులతో మాట్లాడి సమస్యలను వారి అవసరాలను తెలుసుకున్నారు. అలాగే వారికి అందుతున్న భోజన మెనూ తీరును, ప్రభుత్వం నుంచి అందుతున్న సేవలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య జాగ్రత్తలను తెలియజేస్తూ ప్రతిరోజు స్నానం చేసి భోజనానికి ముందు తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు 10/2024వరకు తల్లి అకౌంట్స్‌లో జమ అయ్యాయని , బకాయిలు విడుదల చేయించేందుకు కృషి చేస్తానని విద్యార్థులతో గుడిపల్లె సురేందర్ అన్నారు. గ్రామ సర్పంచ్ పాండురంగన స్థానిక ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం నాగలక్ష్మి, ఉపాధ్యాయు లు కేశవనాథ్,ఎస్ఎంసి చైర్మన్ గోవిందు పాల్గొన్నారు.



హాస్టల్ విద్యార్థులతో ఎస్సి, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సురేందర్

# సంక్షేమాన్ని వివరించడమే సుపరిపాలనలో తొలి అడుగు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 102,104, 105, 110, 117 బూత్‌లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆదివారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్ అధ్యక్షతన క్లస్టర్ ఖలీల్, మండ్ల శంకర్ రెడ్డి, షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అన్నారు. అర్హులైన వారికి పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీ ముల్లా,బోయరేవుల సర్పంచు నడిపి స్వామన్న,ఐటిడిపి నాయ కులు షేక్ హుస్సేన్, ఆసార్ వజీర్, అజ్మతుల్లా, ఇలియాస్,పాల్గొన్నారు.



కరపత్రాలతో టీడీపీ నాయకులు

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం – ఎమ్మెల్యే గిత్త



సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. ఆదివారం మండలంలోని నందికుంట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో పర్యటించి గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను అందజేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏడాది పాలనలోనే ఎన్నో సంక్షేమ పథకాలను అందజేసిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్తున్న సమయంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుందని అన్నారు. ప్రతి ఇంటికి తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, దీపం పథకంను ఉపయోగించుకున్నట్లు తెలిపారు. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కింద నగదు రైతు ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో సిసి రహదారులు వేయించడం జరిగిందన్నారు. వైసీపీలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో ఏడాది పాలనలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారపు రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ లింగస్వామి గౌడు, టీడీపీ నాయకుడు జహరుల్లా, మల్లా రెడ్డి, నాగేశ్వర్‌రావు యాదవ్, రఫీ, మన్సూర్ బాషా, కోకన్వీనర్ అమర్నాథ్ యాదవ్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పెండేకల్లు ఆర్ఎస్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

**హాజరైన పూర్వ విద్యార్థులు**

**తుగ్గలి,మేజర్‌న్యూస్:** తుగ్గలి మండలం పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ఎస్ లో ఆదివారము పూర్వ విద్యార్థుల సమ్మేళనము ఘనంగా జరిగింది. 1986-1987 బ్యాచ్కు చెందిన విద్యార్థుల అంత కలిసి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆ బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు కలిసి విద్యార్థుల భోజన వసతుల కోసం షెడ్డును నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల మాట్లాడుతూ పెండేకల్లు ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలోచదవడం గర్వంగా ఉందన్నారు. పాఠశాలకు ఏదో చేయాలన్న తపనతో విద్యార్థుల భోజనాలు వసతుల కోసం షెడ్డు నిర్మించడం జరిగిందన్నారు. పాఠశాలకు మరిన్ని వర్షాతులను సమకూర్చుడానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేయాలి: ఆంధ్ర రాష్ట్ర లయన్స్ క్లబ్ సమాఖ్య మాజీ చైర్మెన్ ఏవిఆర్. ప్రసాద్**
**లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం : దస్తగిరి రెడ్డి, తులసి రెడ్డి, అభిరుచి మధు**
**నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించిన డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల టౌన్‌మేజర్‌న్యూస్:**నంద్యాలలయన్స్‌క్లబ్2025-26వ సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంబాలాజీకళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు డాక్టర్.జి.రవి కృష్ణ నూతన కార్య వర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు.నూతన అధ్యక్షులుగా సోమేశుల నాగరాజు,కార్యదర్శిగా తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి,కోశాధికారిగా అమిదేల జనార్ధన్ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.వివిధ పదవులకు, వివిధ కార్యక్రమాల సబ్ కమిటీ చైర్మన్ లుగా పలువురు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కొత్తగా లయన్స్ క్లబ్ లో చేరిన సభ్యులతో లయన్స్ సీనియర్ నాయకుడు డాక్టర్ సహదేవుడు ప్రమాణ స్వీకారం చేయించారు. నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఈ సందర్భంగా లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ సభ్యత్వం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ క్లబ్ సమాఖ్య మాజీ చైర్మన్ ఏ వి ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్య రక్షణ, విద్యా, స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రధాన ధ్యేయంగా లయన్స్ క్లబ్ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతి రెడ్డి తులసిరెడ్డి,నంద్యాల బిజెపిఅధ్యక్షులు అభిరుచిమధు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులుసేవాతత్పరతతో,అంకితభావంతో,నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. నంద్యాల లయన్స్ క్లబ్ గత 55 సంవత్సరాలుగా చేస్తున్న సేవలు ప్రశంసనీయ మన్నారు. ఈ సంవత్సరం కూడా ప్రజలకు నిరంతరం విస్తృత సేవా కార్యక్రమాలు నూతన కార్యవర్గం నిర్వహించాలని కోరారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 210 దేశాలలో, 49 వేల క్లబ్ లలో 14 లక్షల మంది లయన్స్ సభ్యులతో అంతర్జాతీయ లయన్స్ క్లబ్ సేవా సంస్థ ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. "సర్వేజనా సుఖినోభవంతు" అని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని, "పరోపకారార్థం ఇదం శరీరం" అని ఇతరులకు సేవ చేయడం కోసమే మానవ జన్మ అని చాటిచెప్పిన భారతీయ సంస్కృతి అందించిన సేవా స్ఫూర్తితో నంద్యాల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు 55 సంవత్సరాలుగా చేస్తున్నదని తెలిపారు. నూతన అధ్యక్షుడు సోమేశుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే రీతిలో వివిధ సేవా కార్యక్రమాలను ఈ సంవత్సరం చేయడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని,నంద్యాల లయన్స్ క్లబ్ పేరు ఇనుమడింప చేస్తామన్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గం గత సంవత్సరం అధ్యక్ష కార్యదర్శులు గా సేవలు అందించిన నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు లను ప్రత్యేక జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.



ఈ సంవత్సరానికి ప్రమాణ స్వీకారం చేసిన నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గంతో అతిధులు

**వైద్యుల దినోత్సవ పురస్కారాల ప్రదానం :** అతిథుల చేతుల మీదుగా నంద్యాల లయన్స్‌క్లబ్ వైద్యుల దినోత్సవ పురస్కారాలను డాక్టర్ పెసల అశోక్, డాక్టర్‌పెసలసునీత, డాక్టర్ మహమ్మద్ రఫీ, డాక్టర్ జహంగీర్, డాక్టర్ క్రాంతి చైతన్య, డాక్టర్ శైలజలకు అందించి ఘనంగా సత్కరించారు. అతిథులకు నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు ఆత్మీయ సత్కారం చేశారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పి.వి.సుధాకర్ రెడ్డి, నంద్యాల లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు భవనాసి నాగ మహేష్,కశెట్టి వేణుమాధ వ్,కశెట్టి చంద్రశేఖర్,స్నేహవృద్ధాశ్రమస్వామి రెడ్డి, చంద్రమోహన్,ఎం.పీ. వి.రమణయ్య, అధికసంఖ్యలో లయన్స్ క్లబ్ సభ్యులు కుటుంబాలతో పాటు పాల్గొన్నారు.



డాక్టర్ క్రాంతి చైతన్య ను సత్కరిస్తున్న దృశ్యం



అభిరుచి మధును సత్కరిస్తున్న దృశ్యం



తులసి రెడ్డి ని సత్కరిస్తున్న అభిరుచి మధు

# ప్రభుత్వాలు మారిన అందని పెన్షన్

- కదిరిపురం తండాలో మనోవికలాంగుల మూగవేదం
- పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని అర్థిస్తున్న గాలిపోతూ నిర్మల, గాలి పోతు యోబు
- మానసిక వికలాంగుల జీవనం భారం అంటున్న గాలిపోతు నరసమ్మ
- ఆదుకునే వారి కోసం ఎదురుచూపు



మాటలు రాని యోబు,బుద్ధిమాంద్యంతో బాధపడుతున్న గాలిపోతు నిర్మల

**చాగలమర్రి,మేజర్ న్యూస్:**పుత్రుడు పుట్టి నాడనిపున్నామనరకము నుండి కాపాడి మమ్ములను పోషిస్తాడని ఆశతో ఉన్న మోషే, నర్సమ్మ దంపతులకు మూగ చెవుడు పుట్టుకతో కలిగిన పుత్రుడు జన్మించాడు. రెండవ సంతానంలో ఇంటికి ఆడబిడ్డ పుట్టి, లక్ష్మీదేవిలా ఇంట్లో కళకళలాడుతుందనే సంతోషంతో ఉన్న ఆ దంపతులకు నిర్మల అనే మానసిక వికలాంగు రాలుపుట్టింది.వారిని కాయా కష్టం చేసుకుని పోషించే పెద్ద చేయడం జరిగింది. ఇరువురు సంతానం చదివించి ప్రయోజకులుగా చేద్దామనే ఆశతో ఉన్న మోషే నరసమ్మ దంపతుల కు, మూగ వినికిడి, లేని పుత్రుడు యోబు, మానసిక వికలాంగుల, మనోవేదతో బాధపడు తున్న కూతురు నిర్మల బతుకు బారమైంది ప్రభుత్వాలు ఎన్ని మారిన ఆ ఇరువురు పెన్షన్కు నోచుకోకపోవడం గమనార్హం. కూలి నాలి పని చేసుకుని జీవించాలంటే అష్టచరంగా ఉంది. దివంగత ముఖ్యమంత్రులు, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, నందమూరి తారక రామా రావు, వైయస్ రాజశేఖర్ రెడ్డిల ప్రభుత్వాలలో 75 రూపాయల నుంచి 2000 రూపాయల కొరకు పెన్షన్ను వివిధ కేటగిరీలకు ఇవ్వడం జరిగింది. అయితే మండల పరిధిలోని శెట్టివీడు పంచాయతీలో మజరగ్రామమైన కదిరిపురం గ్రామం మాలవాడలో నివాసమున్న మోషే నరసమ్మ, దంపతులకు యోబు, నిర్మల ఇద్దరు సంతానం ఉన్నారు. ఇరువురు పుట్టుకతో, చెవుడు, మూగ నిర్మల మానసిక, బుది మంద్యం పుట్టి ఉన్నారు. పుట్టుకే భారంగా మారింది. ఎంతమంది వైద్యులకు చూపించిన ఫలితం లేదు. అప్పట్లో ప్రభుత్వాలు పెన్షన్ ఇస్తున్నప్పటికీ, కుటుంబంలో వీరికి పెన్షన్ నోచుకోకపోవడం, పోషించాలన్న బాధాకరంగా ఉంది. ఎంతమంది అధికారుల, నాయకుల చుట్టూ తిరిగిన పెన్షన్ ఇవ్వడం లేదని మనోవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లో భాగస్వామ్యం కల్పించాలని, కారుల నాయకుల కాలా వెళ్ళపడుతున్నామన్నారు . మూగ చెవిటి మనోవేదనతో బాధపడుతున్న మోబు నిర్మలకు పెన్షన్ మంజూరు చేయాలని తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ ను కోరుచున్నారు.

## నటుడు కోటా శ్రీనివాస్‌రావు మృతి పట్ల మంత్రి ఫరూక్ సంతాపం



కోటా శ్రీనివాస్‌రావు (ఫైల్)

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నటుడు పద్మశ్రీ కోటా శ్రీనివాస్‌రావు మృతి పట్ల రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైవిద్యబరితమైన నటనతో విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, కమీడియన్‌గా తెలుగు తెరపై ఎన్నో మరుపురాని పాత్రలు పోషించిన గొప్ప నటుడు కోటా శ్రీనివాస్‌రావు అన్నారు. తెలుగు భాషా, యాస, మాండలీకాలతో వెండితెరపై విలనీజానికి కొత్త భాష్యం చెప్పిన వ్యక్తి కోటా శ్రీనివాస్‌రావు అన్నారు. 1999లో బీజేపీ తరపున విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవలు అందించిన రాజకీయ నాయకుడు కోటా శ్రీని వాస్‌రావు అని పాతజ్ఞాపకాలను ఆయన గుర్తుచేశారు. అలాగే సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రతా వారోత్సవాల్లో పాల్గొంటూ ప్రజల్లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేసిన గొప్ప వ్యక్తి కోటా శ్రీనివాస్‌రావు అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుబూతి తెలిపి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

# ప్రతి రైతు పంట భీమా చేసుకోవాలి



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** రైతులు ఖరీఫ్ పంటకు సంబంధించిన పంటల భీమాను జూలై 15లోగా చేసుకోవాలని మంత్రాలయం మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పత్తి, వేరుశెనగ పంటలు వాతావరణ అధారిత పంటలుగా ప్రచురించడమైంద న్నారు. ప్రతి పంట ఎకరాకు రూ. 2వేలు వేరుశెనగ పంటకు ఎకరాకు 560లు చెల్లించాల్సి ఉంటుంది. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.




# క్రమశిక్షణకు మారుపేరు కళ్యాణమ్మ

:- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



మాట్లాడుతున్న మాజీ ఎంపి టీజీ వెంకటేష్



కళ్యాణమ్మకు నివాళులర్పిస్తున్న టీజీ వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** పట్టుదల, క్రమశిక్షణకు మారుపేరు మాంటిస్సోరి విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు కళ్యాణమ్మ అని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మాంటిస్సోరి విద్యాసంస్థల ఏర్పాటు 50ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా, అలాగే కళ్యాణమ్మ వర్ధంతి సందర్బంగా గుత్తి రోడ్డు నందు ఉన్న ఇండస్ పాఠశాల ఆవరణలో ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ విద్యాసంస్థలు ప్రారంభం నుంచి కూడా కళ్యాణమ్మ ఎంతో క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా విద్యాసంస్థలను నిర్వహిస్తూ ముందుకు సాగారన్నారు. త్రిమూర్తులాంటి ముగ్గురు కొడుకులు కూడా అదే క్రమశిక్షణతో మాంటిస్సోరి విద్యాసంస్థలను అత్యున్నత శిఖరాలకు తీసుకోపోతున్నారని ఆయన కొనియాడారు. తన కుమారుడు భరత్ కూడా ఈ విద్యాసంస్థల్లోనే చదువుకుని మంచి పారిశ్రామికవేత్తగా, మంచి రాజకీయ వేత్తగా రాణిస్తున్నాడని అన్నారు. అలాగే ఈ విద్యాసంస్థల్లో చదివిన లక్షలాది మంది విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి వివిధ రంగాలలో తమ నైపుణ్యాలనుప్రదర్శిస్తూ ఉన్నత స్థితులను చేరుకుంటున్నారని తెలిపారు. మాంటిసోరి విద్యాసంస్థల నిర్వహణలో కళ్యాణమ్మ కుటుంబ సభ్యులతో పాటు సంస్థలో పనిచేస్తున్న ప్రతిఒక్కరూ ఇది తమ సొంత సంస్థగా భావిస్తూ పనిచేయడం కూడా సంస్థ పురోగతికి కారణమని టీజీ పేర్కొన్నారు. అనంతరం మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును టీజీ వెంకటేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత రాజశేఖర్, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ కార్పొరేటర్‌లు బాబురాజ్, సురేంద్ర, విద్యార్థి సంఘ నాయకులు కోనేటి వెంకటేశ్వర్లు, రవీంద్ర పాల్గొన్నారు.

# అహోబిలేశుని సన్నిధిలో హైకోర్టు జడ్జి పూజలు







**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీనరసింహ స్వామిని హైకోర్టు జడ్జి జస్టిస్‌వెంకటజ్యోతి ర్మయి ప్రతాప దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. జడ్జి దిగువ ఆహోబి లంకు రాగానే జూనియర్ సివిల్ జడ్జి భాస్కర్, తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జడ్జి ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాలాచార్యులు, వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జడ్జి దంపతులు ఎగువ అహోబిలంలో స్వయంభుగా వెలసిన నరసింహస్వామి, చెంచులక్ష్మి అమ్మవార్లను, దిగువ అహోబి లంలో వెలసిన ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు.

**హైకోర్టు జడ్జిని కలిసిన డి.ఎస్.పి:** అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దర్శన అనంతరం హైకోర్టు జడ్జి వెంకట జ్యోతిర్మయి ప్రతాప పట్టణంలోని అతిథి గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జడ్జిని డిఎస్పీ ప్రమోద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించారు.

10 మంది పేకాటరాయుళ్ళు

# అరెస్టు

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** పేకాట శిబిరం పై తమ పోలీసులు మెరుపు దాడులు నిర్వ హించి ఆటో ఆరు మోటార్ సైకిళ్ళను స్వాధీ నం చేసుకొని 10 మంది పై కేసు నమోదు చేసినట్లు కృష్ణగిరి ఎస్సై జి.కృష్ణమూర్తి తెలిపారు.మండల పరిధిలోని రామాకృష్ణా పురం గ్రామానికి సమీపంలో పేకాట ఆడుతున్న టి.లక్ష్మీకాంతరెడ్డి, టి.గంగా ధర్‌రెడ్డి ఇంకా మరో ఎనిమిది మంది పై కేసు నమోదు చేశామన్నారు. పేకాట శిబిరం పై చేసిన దాడుల్లో రూ.30 వేల నగదు, ఆటోను,ఆరు మోటారు సైకిళ్లను అదుపులోకితీసుకున్నామని తెలిపారు.




# జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్

– 92 మోటర్ సైకిళ్లు, 8 ఆటోలు, 60 క్వార్టర్ల మద్యం స్వాధీనం



వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ నియంత్రణలో భాగంగా జిల్లాలోని అన్ని సబ్ డివిజన్‌లలో కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. 92 మోటర్ సైకిళ్లు, 8 ఆటోలు, 60 క్వార్టర్ల మద్యం, 7 బీరు సీసాలు స్వాధీనం చేసుకున్నారు. నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలోని పొన్నాపురం కాలనీలో సిఐ కృష్ణయ్య, ఎస్సై గంగా యాదవ్ ఆధ్వర్యంలో కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధృవపత్రాలు లేని 6 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.ఆత్మకూరు పరిధిలో సిఐ రాము ఆధ్వర్యంలో సరైన ధృవపత్రాలు లేని 10 మోటర్ సైకిళ్లు, 14 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఆత్మకూరు రూరల్ పరిధిలో సిఐ సురేష్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌లు సరైన ధృవపత్రాలు లేని 9 మోటర్ సైకిళ్లు, 31 క్వార్టర్ బాటిళ్లు, నందికొట్కూరు యుపిఎస్ సిఐ ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 10 మోటర్ సైకిళ్లు, 2 ఆటోలు, నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం, జూపాడుబంగ్లా ఎస్సై లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో 15 మోటర్ సైకిళ్లు, 22 సీసాల మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఆళ్లగడ్డ సబ్ డివిజన్ కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలో సిఐ హనుమంతు నాయక్, ఎస్సై రమణయ్య నిర్వహించిన తనిఖీల్లో 12 మోటర్ సైకిళ్లు, 6 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. రుద్రవరం పోలీసు స్టేషన్ పరిధిలో సిఐ దస్తగిరి బాబు, ఎస్సై మహమ్మద్ రఫీలు 21 మోటర్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. బేతంచెర్ల పరిధిలో సిఐ వెంకటేశ్వర్ రావు 6 మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గలవారి ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. అనుమానితుల వేలిముద్రలను మొబైల్ సిస్టమ్ చెక్ డివైజ్ ద్వారా పరిశీలించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అలాగే సైబర్ నేరాలు, శక్తి యాప్, తదితర వాటిపై వివరించారు. నేర నియంత్రణ కోసం ప్రజలు సహకరించాలని కోరారు.